## జాతకం

# బియ్యం వ్యాపారం లాభసాటిగా ఉంటుందా..?

నా పేరు: సత్యకుమారి.యం.
పుట్టినతేది: 01-08-80
సమయం: సాయంత్రం 6-25 ని॥
జన్మస్థలం: పోర్ట్‌బ్లయిర్ (అండమాన్)
ప్రశ్న: మగ సంతానం ఉందా?

సంతానం గురించి చెప్పాలంటే... భార్యభర్తల జన్మకుండలి రెండూ వివరంగా పరిశీలించాలి. మీరు మీ వివరాలు మాత్రమే తెలిపారు. ఇక మీ జీవితం ఎలావుంటుంది అని అడిగారు. రాగల రెండున్నరేళ్ళు అష్టమ శని ప్రభావం వల్ల ఆరోగ్య, వృత్తి విషయాలలో కొంత ఇబ్బంది వుండవచ్చు. ఈ క్రింది పరిహారాలు పాటించండి.

★ ఎడమ చేతి మధ్య వేలికి డైమండ్ ధరించండి.
★ దక్షిణ ముఖం పనికిరాదు.
★ ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన చేయండి.
★ శని, గురు జపాలు అవసరం.
★ మే 17 తరువాత బాగుంది.

★★★

పుట్టినతేది: 30-12-64
సమయం: ఉదయం 8 గంటలు
జన్మస్థలం: వెంకటగిరి మండలం, పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా
ప్రశ్న: నా ఆర్థిక పరిస్థితి ఎలావుంటుందో వివరించండి? నాకు స్వగృహయోగం ఉందా? ఉంటే ఎప్పుడు ఉంది తెలియజేయండి.

మీ ఆర్థిక పరిస్థితి మే 2012 నుండి కుదుటపడుతుంది. స్వగృహ యోగం కూడా అప్పటినుండి మొదలు.

పరిహారాలు:

★ డైమండ్ (11 సెంట్లు) ఎడమచేతి మధ్యవేలికి ధరించండి.
★ శని, గురు, చంద్ర జపం అవసరం.
★ 'చింతామణి గృహంతస్థా శ్రీమన్నాగర నాయినే' అనే మంత్రాన్ని జపించండి (ప్రతినిత్యం ఒక గంట).
★ ప్రతి మంగళవారం హనుమాన్ దేవాలయాన్ని సందర్శించండి.

★★★

పేరు: ఇ.శ్రీలక్ష్మి
పుట్టినతేది: 15-12-85
పుట్టిన సమయం: ఉదయం 7-45 ని॥
జన్మస్థలం: సిరిసిల్ల, కరీంనగర్ జిల్లా
ప్రశ్న: వివాహం ఎప్పుడవుతుంది? వివాహం తరువాత వైవాహిక జీవితం ఎలావుంటుంది? పరిహారాలు ఏమైనా ఉంటే తెలియజేయండి.

2012 ఆగస్ట్ నుండి వివాహానికి అనుకూలంగా ఉంటుంది. ఈ క్రింది పరిహారాలు పాటించండి.

★ మీరు పచ్చ ధరించినట్లయితే తీసెయ్యండి.
★ కెంపు, పుష్యరాగం మీకు సరిపడు రత్నాలు.
★ దుర్గాదేవికి ప్రతి బుధవారం పూజచేయండి. వీలైతే... 18 వారాలు కుంకుమపూజ చేయించండి.
★ ప్రతి బుధవారం దేవాలయ సందర్శన అవసరం.
★ ఆవుకి పచ్చ అరటిపండ్లు పెట్టండి.
★ ఉత్తర దిశ పనికిరాదు.

★★★

నాకు బియ్యం వ్యాపారం చేయాలని ఉంది, లాభసాటిగా ఉంటుందా? షాపు తలుపు ఏ దిక్కున ఉంటే బాగుంటుంది. దయచేసి సలహా ఇవ్వగలరు.

– వీరభద్రం, ఆదిలాబాద్

మీకు ప్రస్తుతం ఏలినాటి శని నడుస్తున్నది. అయితే దాని ప్రభావం వలన ఇంకా 2 1/2 సంవత్సరాలు కొన్ని ఇబ్బందులుంటాయి. అంటే ఈ సమయంలో ఏ వ్యాపారం అయినా మీ పెట్టుబడికి ఇబ్బందులే. ముఖ్యంగా 2011 మే నుంచి 2012 మే దాకా అని జాగ్రత్త అవసరం.

మీకు ఎవరన్నా పెట్టుబడి పెడితే నిరభ్యంతరంగా బియ్యం వ్యాపారం చెయ్యొచ్చు. మీ డబ్బులు మీరే పెట్టుబడి పెడితే నష్టపోతారు. ప్రస్తుతం! ఇంక వాయివ్యం (పశ్చిమ వాయి వ్యం) లేదా తూర్పు దిక్కులు మీకు కలిసి వస్తాయి.

★★★

నా పేరు చెన్న కేశవ రావు, పుట్టిన తేది. 04-10-1988, సమయం. రాత్రి1-15, జన్మస్థలం: విజయనగరం.

ప్రశ్న: మేడమ్! నాకు రైల్వేలో ఉద్యోగం చేయాలని చిన్నప్పటి కోరిక. నా జాతకం ప్రకారం రైల్వేలో ఉద్యోగం వస్తుందా? వస్తే ఏ సంవత్సరం వస్తుంది. ఉద్యోగం రావడానికి నేను ఏ జాతక రత్నం ధరించాలి. తదితర విషయాలు నాకు తెలియజేయగలరు.

మనకు కోరికలుండటం వేరు. దానికి తగిన జాతక బలం వుండటం వేరు. మీకు ఆ అవకాశాలు వందకు సగం వున్నాయి. మీరు జాతకంలో లేనిదే రత్నం ధరిస్తే ఉద్యోగం రాదు. మనకు అవకాశం వున్న రంగంలో ఏవైనా అవరోధాలు వుంటే వానిని అధిగమించే శక్తిని రత్నం అందిస్తుంది. అంతే కాని, లేని యోగాలు, అవకాశాలను రత్నం ఇవ్వదు.

మనిషి మీద జాతక ప్రభావంతో పాటుగా వాస్తు వుంటుంది. జ్యోతిష్య ప్రభావం ప్రకారం తగిన పరిహారాలు పాటిస్తే పరిస్థితి చక్కబడుతుంది అంతే! మీరు ఫలానా డైమండ్ పెట్టండి. మీకు రైల్వేలో ఉద్యోగం వస్తుంది. నీలం పెట్టండి గవర్నమెంట్ ఉద్యోగం వస్తుంది అని చెప్పటం జ్యోతిష్కులకు సరికాదు. అసలు మీకు యోగం వుంటే వచ్చే ఉద్యోగాన్ని ఎవరూ ఆపలేరు. అంతే గానీ 'రత్నం' పెడితే లేని యోగాలు, అవకాశాలు రావు.



డా. ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................
పుట్టిన తేదీ : ..............................
పుట్టిన సమయం : ......................
పుట్టిన వూరు (మండలం) : ..............
ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com